## మే 22 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ

హైదరాబాద్, ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదలలైంది. సప్లిమెంటరీ పరీక్షలు మే22నుంచి 29 వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ఇంటర్ ఫలితాలను మంగళవారం విడుదల చేసిన నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు కార్యదర్శి క్రిష్ణాదిత్య బుధవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. ఇదే సమ యంలో వొకేషనల్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జూన్ 3నుంచి 6 వరకు ప్రాక్టికల్స్, జూన్ 9న ఫస్టియర్, 10న సెకండియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఉంటాయని పేర్కొన్నారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


## నేడు ఢిల్లీలో టీఏసీ భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 23.అమృత్ తెలంగాణ: కేంద్ర జల్‌శక్తి శాఖ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి టెక్నికల్ అప్రైజల్ కమిటీ (టీఏసీ) గురువారం మధ్యాహ్నం ఢిల్లీలో సమావేశం కానున్నది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 'సీతారామ ఎత్తిపోతల పథకం– సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు'కు సంబంధించిన అనుమతులతోపాటు పలు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన తుది అనుమతుల మంజూరుపై చర్చించనున్నది. సీతారామ ఎత్తిపోతల పథకంపై గత ఫిబ్రవరిలోనిర్వహించిన టీఏసీ157వ సమావేశం లో చర్చించినప్పటికీ, పలు అంశాలపై సందేహాలను వ్యక్తంచేస్తూ తుది అనుమతులను నిరాకరించారు. ఆయా అంశాలపై తెలంగాణ సహేతుకమైన ఆధారాలను సమర్పించగా, కేంద్ర ప్రభుత్వం సైతంసంతృప్తిని వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో 158వ టీఏసీ సమావేశంలో తుది అనుమతులపై చర్చించనున్నారు.స మావేశంలో పాల్గొనేందుకు ఈఎన్సీ అనిల్‌కుమార్, గోదావరి అంతర్రాష్ట్ర విభాగం అధికారి సుబ్రహ్మణ్యప్రసాద్ ఢిల్లీకి తరలివెళ్లారు.


సంపుటి: 01 సంచిక : 198. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.24.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌లా మారింది.. కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు



అమృత్ తెలంగాణ: తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామని చెప్పారు. 30–40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# భూతల స్వర్గం కశ్మీర్ యాత్ర.. ఆ మూడు జంటలకు తీరని శాపం..






అమృత్ తెలంగాణ: కశ్మీర్ యాత్ర అంటేనే.. ప్రకృతి అందాలతో కనుల విందు చేసే ఆకర్షణీయమైన పచ్చిక బయళ్లు, మంచుతో కప్పబడిన పర్వత శిఖరాలు, చుట్టూ ఎత్తైన కొండలు.. ఆ కొండల మధ్య నదులు, సరస్సులు ఆకట్టుకుంటాయి. భారీ పైన్ వృక్షాల మధ్య మూడు వేల మీటర్ల ఎత్తులో ఉన్న బైసరన్‌లో సూర్యోదయం, సూర్యాస్తామయం చూడడానికి రెండు కళ్లు చాలవు అన్నట్టుగా ఆ ప్రకృతి రమణీయత ఎంతో కట్టిపడేస్తుంది. ఎంతో సుందరమైన ఈ ప్రదేశానికి లక్షలాది మంది పర్యాటకులు తరలివస్తుంటారు. కొత్తగా పెళ్లైన జంటలకు మినీ స్విట్జర్లాండ్‌గా ప్రసిద్ధి గాంచిన బైసరాన్ హనీమూన్‌కు హాట్‌స్పాట్. కానీ ఇప్పుడు ఆ హనీమూన్ స్పాట్.. తుపాకుల తూటాలతో దద్దరిల్లి.. బ్లడ్ మూన్‌గా మారింది. భూతల స్వర్గం కశ్మీర్ యాత్ర.. జీవితాంతం ఒక మధురానుభూతిగా మిగలాలని కోరుకుంటారు.. కానీ ఈ మూడు జంటలకు జీవితాంతం శాపని తీరంగా మారింది.

విషాదాన్ని మిగిల్చిన హనీమూన్

హర్యానాలోని కర్నాల్‌కు చెందిన నేవీ ఆఫీసర్ వినయ్ నర్వాల్(26)కు ఈ ఏడాది ఏప్రిల్ 16వ తేదీన వివాహమైంది. ఏప్రిల్ 19న విందు ఏర్పాటు చేశారు. ఇక తన భార్యతో కలిసి బైసరాన్‌కు హనీమూన్‌కు వెళ్లారు లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్. మంగళవారం మధ్యాహ్నం పచ్చిక బయళ్లపై సేద తీరుతూ.. చల్లని గాలులను ఆస్వాదిస్తూ.. ముచ్చటించుకుంటున్న ఆ జంటను ముష్కరులు చుట్టుముట్టారు. వినయ్‌పై ఉగ్రవాదులు తూటాల వర్షం కురిపించారు. దాంతో పచ్చిక బయళ్లపై రక్తపుటేరులు పారాయి. వినయ్ భార్య దిక్కుతోచని స్థితిలో ధీనంగా ఉండిపోయింది. పెళ్లైన ఏడు రోజులకే భర్తను కోల్పోవడం ఆమెను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వినయ్ కొచ్చిలో ఉద్యోగం చేస్తున్నారు.

తీరిక దొరికిందని వెళ్లారు..

ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది కూడా కొత్త పెళ్లి కొడుకే. ఈయనకు ఈ ఏడాది ఫిబ్రవరి 12న పెళ్లైంది. బిజీ లైఫ్‌లో ఉన్న ద్వివేది.. ఇప్పటి వరకు ఎలాంటి పర్యటనకు తన భార్యతో కలిసి వెళ్లలేదు. తీరిక దొరకడంతో.. ఇటీవలే తన భార్యతో కలిసి కశ్మీర్ యాత్రకు వెళ్లాడు శుభం. బైసరాన్‌లో గడుపుతున్న శుభం దంపతులను ఉగ్రవాదులు టార్గెట్ చేశారు. భార్యను వదిలేసి శుభంపై ఉగ్రమూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో శుభం ప్రాణాలు కోల్పోయాడు. అయితే శుభంను మరి పేరు అడిగి కాల్చి చంపినట్లు ఆయన భార్య తెలిపారు.



స్వదేశానికి వచ్చి ఉగ్రమూకలకు బలై..

బితన్ అధికారి.. ఈయన పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తి. టీసీఎస్ ఉద్యోగి అయిన బితన్.. అమెరికాలోని ఫ్లోరిడాలో స్థిరపడ్డారు. తన భార్య సోహినీ, మూడేళ్ల కుమారుడితో కలిసి ఏప్రిల్ 8న బితన్ స్వదేశానికి వచ్చాడు. ఇక కశ్మీర్ చుట్టేద్దామని చెప్పి గత వారం.. కశ్మీర్ యాత్రకు వెళ్లాడు. బైసరాన్‌లో తన భార్యాకుమారుడితో సేద తీరుతున్న బితన్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. బితన్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. భర్తను కోల్పోయిన సోహిని, ఆమె కుమారుడు గుండెలవిసేలా రోదించారు.

# హెచ్ సిటీ పై నీలినీడలు



ఏప్రిల్ 23.అమృత్ తెలంగాణ: రాజధాని నగరంలో ప్రధాన కూడళ్లు, మార్గాల్లో సిగ్నల్ చిక్కులు లేని ప్రయాణం, ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేలా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న హెచ్ సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కేబీఆర్ పార్కు చుట్టూ ప్రాజెక్టుపై న్యాయపరమైన చిక్కుల్లో ఉండడం, ఆగమేఘాల మీద టెండర్లు పిలిచిన అధికారులు భూ సేకరణపై స్పష్టత లేకపోవడంతో టెండర్ కమిటీ సైతం సంబంధిత టెండర్‌ను ఫైనల్ చేయలేక రోజుల తరబడి కాలయాపన చేస్తోంది ఇదే సమయంలో పాతబస్తీలో హెచ్ సిటీ ప్రాజెక్టుల కింద పలుచోట్ల రహదారుల అభివృద్ధికిగానూ శ్రీకారం చుట్టింది. అయితే ఏడాది కాలంగా హెచ్ సిటీ ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. ప్రాజెక్టులో భాగంగా పలుచోట్ల భూ సేకరణ అధికారులకు సవాల్‌గా మారింది. 1,391 చోట్ల ఆస్తులను గుర్తించగా.. భూ సేకరణకు క్షేత్రస్థాయిలో వెళ్లిన అధికారులకు బాధితుల నుంచి చుక్కెదురు అవుతున్నది. చాలా వరకు చిన్న చిన్న ప్రాపర్టీలు పోతుండటంతో బాధితులంతా టీడీఆర్‌లకు ససేమిరా అంటున్నట్లు సమాచారం. నగదు రూపంలో నష్ట పరిహారం అందజేస్తేనే రహదారి విస్తరణ పనులకు సహకరిస్తామని తేల్చి చెబుతున్నారు. అసలే ఆర్థిక కష్టాల్లో మూలుగుతున్న బల్దియాకు ప్రభుత్వ నుంచి నిధులు మంజూరు జరగకపోవడం, ప్రాజెక్టు పనులు ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలో అని అధికారులు తర్జనభర్జన పడుతున్నారు మొత్తంగా పాతబస్తీలో భూ సేకరణ కష్ట సాధ్యంగా మారడంతో హెచ్ సిటీ ప్రాజెక్టు పనులు ఇప్పట్లో మొదలయ్యే పరిస్థితులు కనబడటం లేదని స్వయంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు పెదవి విరుస్తున్నారు. ఈ క్రమంలోనే జీహెచ్ఎంసీ నిధుల సమస్యతో కొట్టుమిట్టాడుతుండటంతో స్పెషల్ ఫండ్ కింద పాత నగరంలో భూ పరిహార బాధితులకు ప్రభుత్వం నుంచే నష్ట పరిహారం అందజేస్తూ వస్తున్నారు.

# ఉగ్రవాదానికి భారత్ తలొగ్గదు : అమిత్ షా



అమృత్ తెలంగాణ: ఉగ్రవాదానికి భారత్ ఎన్నటికీ తలొగ్గదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 'భారమైన హృదయంతో పెహల్‌గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి అంతిమ నివాళులర్పిస్తున్నాను. భారత్ ఉగ్రవాదానికి తలొగ్గదు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోం' అని షా తీవ్రంగా హెచ్చరించారు. ఈ మేరకు మృతులకు నివాళులర్పిస్తున్న ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇవాళ ఉదయం శ్రీనగర్ చేరుకున్న అమిత్ షా.. పెహల్‌గామ్ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారిని పరామర్శించి ఓదార్చారు. వారి వేదనను విన్నారు. ఈ సందర్భంగా తమ ఆప్తులను కోల్పోయిన వారు కేంద్ర మంత్రి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. విహారయాత్ర కోసం వస్తే మావాళ్లను పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు, నలుగురు ఉగ్రవాదులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# నరమేధానికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల ఫొటో రిలీజ్.. బట్టబయలైన పాక్ కుట్ర..!



అమృత్ తెలంగాణ: జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్ లో నరమేధానికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల ఫొటోను భద్రతా సంస్థ తాజాగా విడుదల చేసింది. అందులో ముగ్గురి పేర్లు ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. ఆసిఫ్ ఫౌజీ పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్‌గా దర్యాప్తు సంస్థ గుర్తించింది. ఈ నలుగురు పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు కలిగి ఉన్నట్లు దర్యాప్తు సంస్థలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ నలుగురిలో ఇద్దరు విదేశీలుగా భావిస్తున్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిలో పాక్ ఆర్మీ రిటైర్డ్ జవాన్ ఉండటంతో.. ఈ దాడి వెనుక పాక్ కుట్ర ఉన్నట్లు బట్టబయలైంది. ఉగ్రదాడి జరిగిన ప్రాంతానికి చేరుకున్న ఎన్ఐఏ బృందం ముష్కరులు వాడిన భాష, ఇతర వివరాలను ప్రత్యక్ష సాక్షుల నుంచి సేకరించారు. టెర్రరిస్టులు దాడి సమయంలో పష్తూన్ భాషలో మాట్లాడినట్లు గుర్తించారు. ఈ నలుగురు ముష్కరులు మరో ముగ్గురు స్థానికులు సహకరించినట్లు తేలింది.

# కుంభమేళా తరహాలో రజతోత్సవం




పెద్దపల్లి, ఏప్రిల్ 23 :అమృత్ తెలంగాణ: కుంభమేళా తరహాలో తెలంగాణలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించనున్నదని, ఇది యావత్ భారత దేశంలోనే చరిత్రాత్మకం కానున్నదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణ పల్లెపల్లె నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి మహా కుంభమేళా తరహాలో విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆమె మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించిందని, పెద్దపల్లి జిల్లా బొగ్గు గనులకు నిలయమని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో సింగరేణి సమ్మె చేస్తూ తట్టా, చెమ్మాస్ కింద పడేస్తేనే ఢిల్లీకి ఉద్యమ సెగ తగిలిందని గుర్తుచేశారు. 25 ఏండ్లుగా నిలబడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తితో బీఆర్ఎస్ పార్టీ పెనవేసుకున్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు అవహేళన చేసిన వాళ్లకు రక్షణగా గులాబీ జెండా ఉందని, పదేండ్లలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపి, గులాబీ జెండా ఎగిరిందని చెప్పారు. 25 ఏండ్ల చరిత్రను నేడు యావత్ తెలంగాణ గుర్తుచేసుకుంటున్నదని పేర్కొన్నారు. ఏడాదిపాటు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తామని వెల్లడించారు. దేశ, రాష్ట్ర చరిత్రలోనే కుంభమేళా తరహాలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అంటే ప్రేమ ఉన్న ప్రతి ఒకరూ వరంగల్ సభకు రావాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో వడగండ్ల వానలు వచ్చినప్పుడు అప్పటి మంత్రులు ఆయా ప్రాంతాల్లో పంటలను పరిశీలించేవారని, ఇకడి పరిస్థితులను కేంద్రానికి వివరించి పెద్ద ఎత్తున పరిహారాన్ని తీసుకువచ్చారని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వంలో మాత్రం అలా లేదని, రైతులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించేవారే లేరని మండిపడ్డారు. ఈ విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదని దుయ్యబట్టారు.

రైతు సమస్యలపై శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడరు?

రైతుల సమస్యలపై ఈ జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో అకాల వర్షాలు పడితే నష్టపరిహారం ఇచ్చామని, కాంగ్రెస్ సర్కారు ఎందుకు రైతులను పట్టించుకోదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు 'జై తెలంగాణ' అనని ముఖ్యమంత్రి, మంత్రులు పాలన సాగించడం ప్రజల దురదృష్టమని పేర్కొన్నారు. గురుకులాలను నాశనం చేసి విద్యార్థుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాన్ని ఎకితే.. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నేడు 100 మందికి పైగా పిల్లలు పాడెక్కారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు కౌశిక్ హరి, దాసరి ఉష, గంట రాములు, పసుల చరణ్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్‌కుమార్, బాలాజీరావు, పెంట రాజేశ్, తగరం శంకర్‌లాల్, బొడ్డు రవీందర్, సంధ్యారెడ్డి, నారాయణదాసు మారుతి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులు సైన్యంలా కదలాలి

ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎవ రజతోత్సవ సభకు సింగరేణి కార్మికులంతా సైన్యంలా క దిలి రావాలని ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవా ధ్యక్షురాలు కవిత పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలో మళ్లీ టీబీజీకేఎస్ జెండా ఎగరేద్దామని కవిత పిలుపునిచ్చారు. యూనియన్‌లో ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉన్నదని, యు వతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సింగరేణిలో వచ్చే ఎన్నికల్లో 11 ఏరియాల్లో మళ్లీ టీబీజీకేఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. అందుకోసం సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాదాసు రాం మ్మూ ర్తి, రాకేశ్, కౌశిక హరి, దాసరి ఉష, నూనె కొంరయ్య, పెంట రాజేశ్ పాల్గొన్నారు.

పహల్గాం అమరులకు నివాళి..

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైనవారికి ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశానికి ముందు నేతలంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.


## మద్యం మత్తులో ఉరివేసుకొని ఒకరు మృతి



ఉరి వేసుకొని మృతి చెందిన సాయన్న

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి గ్రామానికి చెందిన తోకల సాయన్న, 55. గత 35 సంవత్సరాల నుండి టెంపరరీ అటెండర్ గా జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్నాడు సంవత్సరాలు గడిచిపోతున్న అటెండర్ జాబ్ పర్మినెంట్ కాకపోవడంతో మనస్థాపంతో మద్యానికి బానిసై గత రెండు నెలల క్రితం ఉద్యోగం మానేసినాడు అప్పటినుండి ప్రతిరోజు మద్యం అతిగా తాగుతూ మంగళవారం రాత్రి సమయంలో వచ్చి తన ఇంటి వెనకాల గల రేకుల షెడ్డులో పడుకుంటానని చెప్పి వెళ్ళినాడు తర్వాత కొద్ది సేపటికి తన కూతురు వాష్ రూమ్ కోసమని వెనుక వైపు వెళ్ళగా సాయన్న ఉరివేసుకొని ఉండడంతో వెంటనే కుటుంబ సభ్యులకు తెలపడంతో పోలీస్ స్టేషన్ నర్సాపూర్ యందు కొడుకు తోకల వంశి రాజు, దరఖాస్తు ఇవ్వగా ఎస్సై సాయి కిరణ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## జొన్నవరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్,



జొన్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్– జి ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో మార్క్ ఫెడ్, పిఎసిఎస్, ఆధ్వర్యంలో జొన్నలు, వరి కొనుగోలు కేంద్రాన్ని , స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, ప్రారంభించారు. జొన్నలు క్వింటాలు ధర 3371 రూపాయలు, వరి క్వింటాల్ ధర 2320 ఉంటుందని రైతులు దళారులకు నమ్మి అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తూకం వేసినా.. కేంద్రాల్లోనే బస్తాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23 :అమృత్ తెలంగాణ: ఒకవైపు ధాన్యం కొనుగోళ్లు ఆలస్యంగా జరుగుతున్నాయని రైతులు ఆవేదన చెందుతుండగా.. తూకం వేసిన ధాన్యాన్ని తరలించడంలోనూ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. లారీలు రాకపోవడంతో బస్తాలు కేంద్రాల్లోనే మూలుగుతున్నాయి. కేంద్రాల నుంచి గోదాములకు వెళ్తున్నాయా.. లేదా..? అని అడిగే నాథుడే లేకుండా పోయాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ కొనుగోలు కేంద్రంలో నాలుగు రోజుల క్రితం తూకం వేసిన ధాన్యం లారీ రాకపోవడంతో కేంద్రంలోనే ఉంటున్నదని రైతులు చెబుతున్నారు. వర్షం వచ్చి ధాన్యం తడిసిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని మండిపడుతున్నారు.

లారీలు ఎప్పుడత్తయో ఏమో..

ఏడెకరాల్లో వరి పంటేసిన. వడ్లన్నీ ఈడికే తెచ్చిన. ఇంకా జోకలేదు. ఏంజెయ్యాలె . ఏమన్నంటే లారీలత్తలెవ్వ అంటున్నరు. ఈడికి నాలుగు రోజులైంది. లారీలు ఎప్పుడత్తయో ఏమో. సర్దాపూర్ గోదాములన్నీ కూడా నిండినయంటున్నరు.

## కుస్లీ లో మద్యం మత్తులో మురికి నీటి గుంతలో పడి ఒకరు మృతి



మురికినిటి గుంతలో పడి మృతి చెందిన మృతదేహాన్ని బయటకు తీసిన దృశ్యం



మద్యం మత్తులో మురికి నీటి గుంతలో పడి మృతి చెందిన దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రమంలోని కుస్లీ గ్రామం లో డుకారే రాహుల్, 38 గ్రామం దండేగాం జిల్లా హింగోలి మహారాష్ట్ర రాష్టానికి చెందిన వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా బతుకు దెరువు కోసం కుస్లీ గ్రామానికి కూలి పనుల నిమిత్తం భార్యతో కలిసి వచ్చి గ్రామంలో నివాసం ఉంటున్నాడు మద్యం తాగుడు అలవాటు ఉండడంతో భార్య వద్ద డబ్బులు మద్యం తాగడానికి తీసుకొని రోజు లాగే బెల్ట్ షాప్ లో మద్యం సేవించి. రాత్రి 8 గంటల సమయంలో తన ఇంటికి తిరిగి వెళుతుండగా మద్యం మత్తులో రోడ్డు పక్కన ఉన్న మురికి నీటి గుంతలో పడి మృతి చెందడంతో బుధవారం ఉదయం 7 గంటల సమయంలో అటు వైపు పెంట కుప్పలో పెండ పోయడానికి వెళ్లిన కుస్లీ గ్రామానికి చెందిన వ్యక్తి చూసి అతనిని గుర్తు పట్టి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందివ్వడంతో అక్కడికి చేరుకున్న భార్య చనిపోయింది తన భర్తనే అని మద్యం తాగడానికి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదని చనిపోయిన విషయం పొద్దున్నే తెలిసిందని నర్సాపూర్ జి ఎస్ఐ సాయి కిరణ్, కు ఫిర్యాదు చేయడంతో పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఏరియా హాస్పిటల్ కు తరలించి రా కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



ఉగ్ర దాడికి నిరసన కొవ్వత్తిలా ర్యాలీలో పాల్గొన్న నాయకులు ప్రజలు

నిర్మల్ జిల్లా నరసాపూర్ జి ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు నిన్న జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన పర్యాటకుల ఆత్మశాంతి కొరకు కొవ్వత్తుల ర్యాలీ బోయవాడ హనుమాన్ మందిర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గ్రామంలోని నాయకులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

## భూభారతి తో రైతుల సమస్యలు పరిష్కారం కలెక్టర్ అభిలాష అభినవ్



భూభారతి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ అభిలాష అభినవ్



భూపతి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

అమృత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన భూభారతి చ ట్టంతో భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి దోహదపడు తుందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం తనూరు మండలం లో రైతు లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడారు. గతం లో ధరణి వ్యవస్థతో రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొ న్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా భూములపై పూర్తి యజమాన్య హక్కులు లభి స్తాయన్నారు. రెవెన్యూ అధికా రులు గ్రామాలకు వచ్చి నేరుగా అర్జీలను స్వీకరించి నిర్ణీత కా లంలో సమస్యను పరిష్కరిస్తా రన్నారు. ఇకనుండి కార్యాల య చుట్టూ తిరగాల్సిన అవస రం లేకుండా రైతులు తమ హ క్కులను చట్టబద్ధంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిం దన్నారు. దీంతో రైతులు తమ భూ సమస్యలను సభలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమాచారాన్ని అందజేయాలని అధికారులను ఆదేశించారు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులకు దరఖాస్తులను ఇవ్వాలని సూచించారు రిజిస్టర్లలో రైతులకు సమస్యలు ఉన్న పేర్లను నమోదు చేసి అందజేయాలని అధికారులకు తెలిపారు. అనంతరం రైతులకు భూభారతి పైపూర్తి అవగాహన కల్పించేందుకు పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా కొత్త చట్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భైంసా మా ర్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్ కుమార్, ఆర్డీవో, మండల ప్రత్యేక అధికారిసుదర్శన్, తహసీల్దార్ ఎంపీడీవోతోపాటు రైతులు తదితరులు న్నారు.

## ఉగ్రవాదులు కనిపిస్తే కాల్చి చంపేయాలి త్వరలోనే ప్రతీకారం తీర్చుకుంటాం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రజలు

అమృత్ తెలంగాణ జమ్ము కాశ్మీర్లో జరిగిన ఘటన దురదృష్టకరమని, ఉగ్రవాదులు కనిపిస్తే కాల్చి చంపేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్లోని పహాల్ గామ్ లో ఉగ్రవాదులు పాల్పడిన దుశ్చర్యపట్ల నిరసన వ్యక్తం చేస్తూ, అమరవీరులకు నివాళులు అర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయని, అమెరికా బ్రిటన్ జపాన్ ఆస్ట్రేలియా రష్యా తో పాటు పలు దేశాలు భారత్ కు మద్దతు ప్రకటించాయన్నారు. త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకుంటామని, పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. హిందువులంతా ఒక్కటై, దేశాన్ని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు

## గురుభక్తిని చాటిన గొప్ప శిష్యుడు ఏకలవ్యుడని, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు అన్నారు.





కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పార్టీ

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 23 అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండల కేంద్రంలోని ఏకలవ్యుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతలో ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకుని విద్యానభ్యసించి దేశ ప్రగతికి ఆదివాసీలు, ఎస్టీలంతా ముందుండాలని తెలిపారు. ఏకలవ్యుడు మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న వ్యక్తి అని కొనియాడారు.ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికను కలిగి ఉండేవాడని, ద్రోణుడు తిరస్కరించడంతో బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించారని అన్నారు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు ద్రోణుడి ప్రియశిష్యుడని అన్నారు.

## సొంత ఇళ్లు లేని వారికే మొదట ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి




జగిత్యాల, ఏప్రిల్ 23 :అమృత్ తెలంగాణ: సొంత ఇళ్లు లేని వారిని మొదట గుర్తించాలని, వారికే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం లబ్ధిదారుల అర్హత పరిశీలించేందుకు అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతతో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టబడిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం సొంత స్థలం కలిగి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించుట కోసం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నలుగురిని గెజిటెడ్ స్పెషల్ ఆఫీసర్ లను మండలాల వారిగా కమిటీలు ఏర్పాట్లు చేసి పకడ్బందీగా అవకతవకలకు తావు లేకుండా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్న వారికి పకడ్బందీగా వెరిఫికేషన్ చేయాలని అధికారులను సూచించారు. రాష్ట్ర అధికారాలకు ఆదేశాలు, సూచనలు పాటిస్తూ ఆయా గ్రామంలోని ఇందిరమ్మ కమిటీల ద్వారా దరఖాస్తుల జాబితాలను పరిశీలిస్తూ ఇల్లు లేని నిరుపేదలకు గుర్తించాలని అధికారులు ఆదేశించారు.

## చందా టీ ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ చాంద టి గ్రామంలో ఎల్లమ్మ తల్లి కథ కళాకారులచే నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి.. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూభారతి (నూతన ఆర్వోఆర్) చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు.

## గులాబీ దండులా రావాలి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 23:అమృత్ తెలంగాణ: ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీదండులా కదలిరావాలని పార్టీ శ్రేణులకు జగిత్యాల జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం, చల్‌గల్ క్లస్టర్ గ్రామాల్లో మాజీమంత్రి రాజేశం గౌడ్‌తో కలిసి ముఖ్య నాయకులు, బస్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంతర్గాం గ్రామంలో పుష్కలమైన తాగు, సాగునీరందించిన ఘనత రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితదేనని కొనియాడారు.

## భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ




అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సన్మానించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్. నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ముధోల్,లోకేశ్వరం, కుబీర్ , భైంసా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల మరియు భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులను జిల్లా ఎస్పీ సన్మానించారు. భవిష్యత్తులో వారు ఇలాగే ఉత్తమ ర్యాంకులతో చదివి ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆశీర్వదించారు. బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు సమస్యలు పరిష్కారం ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్, మల్లేష్, ఎస్ఐ లు శంకర్, అశోక్, రవీందర్ పడ్వాల్, గౌస్, మరియు భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

## సోషల్ మీడియాలో వచ్చే వేదంతులను నమ్మవద్దు.

ప్రజలు సంయమనం పాటించాలి.
మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.
సోషల్ మీడియా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్, ఎక్స్ ల పోస్టులపై నిఘా.
ఎలాంటి సందేహాలకైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించండి.
ప్రజలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ని సంప్రదించండి.
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఇది వర్గాలను రెచ్చగొట్టేలా పోస్టులను తయారుచేసిన, వాటిని సోషల్ మీడియాలో నందు పోస్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్ లాంటి ఇతర సోషల్ మీడియాలలో పోస్టులపై అదిలాబాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా కానీ, ఇరు వర్గాలను కించపరిచేలా ఎలాంటి పోస్టులు పెట్టిన వారిపై కేతపురం ఆయన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సూచించారు, ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ప్రజలు డయల్ 100 ను సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం ఐదు నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకునే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉందని తెలిపారు.



జీవన్ రెడ్డి అదిలాబాద్ డిఎస్పి

## అంబేద్కర్ జయంతి 14 న భూ భారతి చట్టం అమలు

ధరణి స్థానం లో నూతన భూ భారతి
భూ భారతి ద్వారా సాదా బైనామా సమస్యలకు పరిష్కారం
జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామాల వారిగా గ్రామ సదస్సులు
జిల్లా పాలనాధికారి రాజర్షి షా శాసన సభ్యులు వెడ్మ బొజ్జు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతిని ధి ఉట్నూర్ లోని కేబీ కాంప్లెక్స్ లో మధ్యాహ్నం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ లు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలను కలెక్టర్ కు వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు చట్టం పై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ , ఎంఎల్ఏ మాట్లాడుతూ భూ భారతి ద్వారా సాదా బైనామ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ కొత్త పోర్టల్ తో రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని పేర్కొన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉ ందన్నారు. ధరణిలో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ లేకపోయిందని, కొత్త పోర్టల్ లో వాటికి పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని మండలాల్లోని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుంచి సమస్యల దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు. భూ భారతిలో తహసిల్దార్ వద్దనే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం



అవుతాయని, ఎవరు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ చేసే అవకాశం భూ భారతిలో ఉ ందన్నారు. ప్రస్తుతం అందరికి ఆధార్ కార్డులు ఉన్నట్టే ఇకపై ప్రతీ రైతుకు తన భూమికి సంబంధించిన అన్ని వివరాలతో కూడిన భూదార్ కార్డును అందించడం జరుగుతుందని , జూన్ 2 తర్వాత అధికారులే మీ మీ గ్రామాలకు వచ్చి ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలపై దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు సదస్సులో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, mro ప్రవీణ్, ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## బస్టాండ్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ ప్రారంభం.

నేరాల నియంత్రణకై పోలీస్ సబ్ కంట్రోల్ తిరిగి ప్రారంభం.
బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షణ.
ఉదయం నుండి రాత్రి వరకు పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారు.
తక్షణ సహాయార్థం ఒక ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ బస్టాండ్ మరియు పరిసర ప్రాంతాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పోలీస్ సబ్ కంట్రోల్ ను ప్రారంభించడం జరిగింది. మొదటగా వేదమంత్రోచ్చారణల నడుమ జిల్లా ఎస్పీ పోలీస్ సబ్ కంట్రోల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది తదుపరి ఏఎస్ఐ ముకుందరావు కు సబ్ కంట్రోల్ రూమ్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బస్టాండ్లో మరియు పరిసర ప్రాంతాలలో ఎలాంటి చిన్న చిన్న దొంగతనాలు, పిక్ పాకెట్స్, ఈవిటీజింగ్, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణ సహాయాగం జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని, ఎలాంటి సమస్యలకైనా క్షణాల వ్యవధిలో స్పందించే విధంగా ఉదయం నుండి రాత్రి వరకు ఒక ఏఎస్ఐ ఒక హెడ్ కానిస్టేబుల్ ఒక కానిస్టేబుల్ అందుబాటులో ఉంటూ




ప్రజలకు సేవలందిస్తారని తెలిపారు. బస్టాండ్ వద్ద లోపల ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలను చోటు లేకుండా పర్యవేక్షించే విధంగా పోలీస్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వీరు గంజాయి మరియు మాదకద్రవ్యాల ను సేవించడం, వ్యాపారం చేయడం, రవాణా లాంటి అంశాలను గమనిస్తూ నియంత్రిస్తూ ఉంటుందని తెలిపారు. సబ్ కంట్రోల్ రూమ్ లో ప్రజలు అత్యవసర సమయాలలో స్పందించి పోలీసు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సిహెచ్ కర్ణాకర్ రావు, బి సునీల్ కుమార్, ప్రణయ్ కుమార్, ఏఎస్ఐ ముకుందరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదా dccb dccb dccb dccb రులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించినవారిలో ఐదుగురిని ఎంపికచేసి సంబంధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకి కలెక్టరేట్ లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 'ఉగ్ర' దాడిపై ఆగ్రహజ్వాల ఉగ్రవాదుల దిష్టిబొమ్మల దహనం




కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 23 :అమృత్ తెలంగాణ: కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైంది. పలుచోట్ల ఉగ్రవాదుల దిష్టిబొమ్మలను దహనం చేసి, దాడిని తీవ్రంగా ఖండించారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకుల ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యాటకులపై దాడి చేయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జమీలొద్దీన్, నాయకులు షౌకత్, సాబీర్, ఇర్ఫాన్, ఫక్రుద్దీన్, మన్సూర్ పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిపై నిరసనల వెల్లువ

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 23: అమృత్ తెలంగాణ: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరాన్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడులను నిరసిస్తూ మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో బుధవారం నిరసనలు వెల్లువెత్తాయి. మృతులకు సంతాపంగా పలు చోట్ల కొవ్వొత్తులతో ర్యాలీలు తీశారు. మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్‌లో మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తులతో ర్యాలీ తీసి మృతులకు నివాళులర్పించారు. టూరిస్ట్‌లపై ఉ గ్రవాదులు కాల్పులు జరపడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులే లక్ష్యంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుని ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో



అణచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందనవేణి శ్రావణ్, రాజు, క్రాంతి, అఖిల్, శ్రీనివాస్, రేగళ్ల ఉపేందర్, నల్లపు శ్రీనివాస్, గోళ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిబ్బరంగా ఉండండి..ధైర్యంగా ప్రజల్లోకి వెళ్ళండి...

**టీడీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గలు వివరించండి...**
**సూపర్ సిక్స్ హామీల మోసలపై ప్రజలతో చర్చించండి..**
**మళ్ళీ వచ్చేది జగనన్నే..ఇది తథ్యం..**
**మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి..**



అమృత్ తెలంగాణ: పిడుగురాళ్ల ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు గురించి వైఎస్ఆర్సిపి నాయకులు దృష్టికి తీసుకు వస్తున్నాను. 9 నెలలు అయింది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల నుంచి వాళ్ళు చెబుతూనే ఉన్నారు జగన్మోహన్ రెడ్డి మీద ఆయన దగ్గర పనిచేసిన వారి మీద లేదా వైఎస్ఆర్సిపి నాయకులు మీద కంప్లైంట్ లు పెడతామని. నిన్న చూశాం ఎవరైతే అడ్వైజర్ గా పనిచేసిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఐపీఎస్ ఆంజనేయులు ఇలా అనేకమందిని గడచిన మూడున్నర నెలలో అక్రమంగా అరెస్టు చేయటం జరిగింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో ఒకళ్ళిద్దరు వైఎస్ఆర్సిపి నాయకులు నాకు ఫోన్ చేసి ఆందోళన చెందారు.ఈ రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.మీ యొక్క జ్ఞాపక శక్తి ఒక పది పదిహేను సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లండి. 2010 ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి ఏం జరిగిందో అక్రమ కేసులు ఈ పార్టీ నాయకులకు లేదా జగన్మోహన్ రెడ్డి కి ఏమైనా కొత్త నా ఆరోజున జగన్మోహన్ రెడ్డి ని ఒక ఎమోషనల్ గా తండ్రి చనిపోతే తండ్రికి కనుగుణంగా ఫాలోవర్స్ అభిమానులు చనిపోతే వాళ్లని ఓదార్పు చేద్దామని భావిస్తే ఆరోజు ఆపమని కాంగ్రెస్ పార్టీ అడ్డ తగిలింది. తన తండ్రి కోసం చనిపోయిన వారి కుటుంబాలను ఓదార్చేందుకు యాత్ర చేయడం ఇష్టం లేకనే కాంగ్రెస్ అడ్డుకుంటే జగన్ మానసికంగా ఎంతో కృంగిపోయారు. అందుకే ఆ పార్టీ నుంచి బయటికి వచ్చి వైఎస్ఆర్సిపిని స్థాపించారు. ఆ రోజున కాంగ్రెస్ పార్టీతో టిడిపి కుమ్మక్కై అక్రమంగా సిబిఐ కేసులు పెట్టలేదా పతాక శీర్షికలో ఇప్పటికన్నా అప్పుడు పది రెట్లు తెలుగుదేశం అనుబంధ మీడియాలో రాయించారు రెండు మూడు సంవత్సరాలు పుంకాలు పుంకాలుగా రాసిన మాట వాస్తవం కాదా... జగన్మోహన్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయలేదా ఇవన్నీ జరిగిన ఆరోజు ఏం జరిగిందో ఆ రోజున బై ఎలక్షన్ వస్తే అన్నింట జగన్మోహన్ రెడ్డి .. ఆ తరువాత 2014 ఎలక్షన్లో దాదాపుగా గెలిచే పరిస్థితికి వచ్చాడు..రెండు వాగ్దానాలు ఆయన ఇవ్వకపోవడం వల్ల అధికారం తృటిలో తప్పింది. ఆరోజు జగన్మోహన్ రెడ్డి రుణమాఫీ ప్రకటించి ఉంటే ఆరోజే సీఎం అయ్యేవాడు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే కంటే ప్రతిపక్షంలో కూర్చోవడం మేలని భావించాడు కాబట్టే అమలు చేయలేని హామీలను ఆయన ఇవ్వలేకపోయాడు. చంద్రబాబు అబద్ధం ఆడి అధికారంలోకి వచ్చి రుణమాఫీ ఏమన్నా చంద్రబాబు చేశాడా చేయలేదు... ఇంతకన్నా ఎక్కువ సంక్షేమం ఇస్తానని చంద్రబాబు 2024లో అధికారంలోకి వచ్చాడు..ఏమైనా చేశాడా ఏమి చేయలేదు.ఏది కూడా ఇవ్వలేదు.. జగన్మోహన్ రెడ్డి అమ్మబడి కింద 15000 ఇస్తానని చెబితే చంద్రబాబు 20000 ఇస్తానని చెప్పాడు అది కూడా ఇంతవరకు ఇవ్వలేదు.. రైతు భరోసా కింద 15వేలు జగన్ ఇస్తే చంద్రబాబు 20వేలు ఇస్తానని చెప్పి కనీసం 3000 కూడా ఇవ్వలేదు.. మళ్లీ అక్రమ కేసులు.. మీరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి...సేమ్ గతంలో ఏ విధంగా అయితే జగన్మోహన్ రెడ్డి మీద అక్రమంగా కేసులు పెట్టారో మళ్ళీ కూడా అదే పందాని చంద్రబాబు కొనసాగిస్తున్నాడు. 2010లో ఏ రకంగా అచ్చుగుద్దినట్టు రాశారో టిడిపి అనుబంధ పత్రికల్లో మళ్లీ సేమ్ అదే విధంగా ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మీద ఆ ప్రధాన పత్రికలు అదే టిడిపికి అనుకూలంగా ఉండే పత్రికలు రోజు పుంకాలు పుంకాలుగా కథనాలు రాస్తున్నాయి.. ఏది జరగకపోయినా... అక్కడ స్కాం జరిగింది... ఇక్కడ స్కాం జరిగిందని అడ్డగోలుగా రాస్తున్నారు. మసిబూసి మారేడు కాయ చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు.నలుగురిని అరెస్ట్ చేస్తున్నారు అని ఈ పత్రికలే ఇష్టానుసారంగా రాస్తున్నారు..ఎవరు వీళ్లంతా వీళ్ళందరూ అరెస్ట్ చేస్తే ఒక ఓటు వస్తుందా జగన్మోహన్ రెడ్డి మీద అభిమానంతో ఆరోజు వాళ్లు పని చేశారు అంతే.ఎక్కడ అక్రమాలు జరగలా కానీ ఇప్పుడు ఏదో ఒకటి చేయాలి కాబట్టి గేమ్ లో భాగంగా వీళ్ళందరూ తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారు.అక్రమంగా ఎవరిపై కేసులు పెట్టినా ఎవరినైనా నిర్బంధించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వీటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ప్రజలు క్షమించే పరిస్థితి ఇక ఉండదు.ఒక ఉద్యమనేది కచ్చితంగా వస్తుంది.గతంలో కూడా ఉద్యమం అంటే విధ్వంసాలు ఘర్షనలు ఏం జరగలేదు.. ఉద్యమం అనేది ప్రజల మనసుల్లో ఉంది అది ఓటు రూపంలో ప్రజలు చూపెట్టేందుకు సిద్ధపడుతున్నారు. గతంలో అదే జరిగింది రేపు కూడా అదే జరుగుతుంది. కచ్చితంగా చెబుతున్నాం తెలుగుదేశం ప్రభుత్వం పాలన పడకేసి వాళ్ళ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం జగన్మోహన్ రెడ్డి ని ఆయన చుట్టూ ఉన్న అభిమానుల్ని ఇబ్బంది పెట్టేందుకే ఈ ప్రభుత్వం పని చేస్తుంది.జగన్మోహన్ రెడ్డి ని అణగతొక్కలనుకుంటే దుశ్చర్యను ప్రజలు తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.. ఎవరు భయపడేది లేదు కచ్చితంగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు చెప్తున్నాం దుష్ప్రచారం అక్రమ కేసులు అక్రమ అరెస్టుల గురించి భయపడవద్దు నిబ్బరంగా ఉండండి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టు క్షేత్రస్థాయికి వెళ్లి పని చేయండి తప్పకుండా సత్ఫలితాలు వస్తాయి. మళ్ళీ నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం తథ్యం... ఇదే జరుగుతుంది...

# పదవ తరగతి పరీక్ష ఫలితాల లో క్రోసూరు మోడల్ స్కూల్ విద్యార్థుల విజయభేరి..





క్రోసూరు అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 23. పదవ తరగతి ఫలితాలలో క్రోసూరు మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ మేరీ సుసాన్ పేర్కొన్నారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల లో శ్యామ్ కుమార్ రెడ్డికి 580/600, భవన్ చంద్ర 579/600, నాగ సంజయ్ 573/600 అత్యధిక మార్కులు సాధించారని ఆమె తెలిపారు.పరీక్షకు 92 మంది విద్యార్థులు హాజరు కాగా,90 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం పట్లఆమె హర్షంవ్యక్తం చేశారు.విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, విజయ కారుకులైనవి ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ మేరీ సుసాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ.శ్యాంకుమార్ రెడ్డి 580/600 : సిహెచ్ .భువనచంద్ర 579/600

# పదవ తరగతి ఫలితాలలో కేజీబీవీ విజయ కేతనం...





క్రోసూరు అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 23. మండల కేంద్రమైన క్రోసూరు లో పదవ తరగతి ఫలితాలలో కేజీబీవీ కళాశాల విద్యార్థినిలు విజయకేతనం ఎగురవేశారు.బుధవారం విడుదల అయిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.4 ఉత్తీర్ణత మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ చిలక ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.కళాశాల ప్రధమ విద్యార్థినిగా దామవరపు శివపార్వతికి 551/600, ద్వితీయ స్థానం పోసిపోగు రేఖ 545/600,తృతీయ స్థానం చిలకా మేరి 536/600 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.500 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు 9 మంది ఉన్నారని పేర్కొన్నారు.విద్యార్థుల విజయం పట్ల కళాశాల ప్రిన్సిపాల్,ఆధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్




మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చుట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనివి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com